# యాదవుల పక్షపాతి సీఎం కేసీఆర్

- బీఆర్ఎస్ పాలనలోనే పెద్దగట్టుకు గుర్తింపు
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- లింగమంతుల స్వామి ఆలయ రాజగోపురాలకు శంకుస్థాపన



పెద్దగట్టు లింగమంతుల స్వామి ఆలయంపై రాజగోపురాల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, చిత్రంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్

చివ్వెంల, అక్టోబర్ 5 : యాదవుల పక్షపాతి సీఎం కేసీఆర్ అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి కొనియాడారు. గురువారం ఆయన ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్‌తో కలిసి రూ.50లక్షలతో చేపడుతున్న పెద్దగట్టు లింగమంతుల స్వామి ఆలయ గోపురాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ గత పాలకులు ఏనాడూ పెద్దగట్టును పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకే కొనేరు, గెస్ట్ హౌస్, పూజారుల విశ్రాంతి భవనం, కార్యాలయం, విద్యుదీకరణ పనులు శాశ్వత ప్రాతిపదికన నిర్మించామని తెలిపారు. రెండేండ్లకు ఒకసారి నిర్వహించే జాతర ఏర్పాట్లకు కోట్లాది రూపాయల నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. త్వరలో సూర్యాపేటలో కనీవిని ఎరుగని రీతిలో యాదవ సంక్షేమ భవన్ నిర్మాణానికి శ్రీకారం చుడుతామని తెలిపారు. కార్యక్రమంలో పెద్దగట్టు చైర్మన్ కోడి సైదులుయాదవ్, సత్యనారాయణ పిళ్లై, కౌన్సిలర్లు లక్ష్మీ మకట్ లాల్, బాషా, జానీ, లక్ష్మి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ జూలకంటి జీవన్ రెడ్డి, జిల్లా నాయకులు రామగిరి నగేశ్, గుర్రం సత్యనారాయణరెడ్డి, ఉప్పుల ఆనంద్, మద్ది శ్రీనివాస్ యదవ్, శ్రీనివాస్, జటంగి వెంకటేశ్వర్లు, రాము, అనిల్, శ్రీనివాస్, సైదులు, యాదగిరి, నాగయ్య పాల్గొన్నారు.



తుంగతుర్తి : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, వేదికపై ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, గౌడ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ రవికుమార్

# సీఎం కేసీఆర్‌తోనే గౌడ్‌ల సంక్షేమం

- ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

తుంగతుర్తి, అక్టోబర్ 5 : గౌడ కులస్తుల అభ్యున్నతి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని గురువారం వారు ఆవిష్కరించి మాట్లాడారు. గౌడ కులస్తులకు 45ఏండ్లకే పింఛన్‌తో పాటు, ప్రమాద బీమా సౌకర్యం కల్పించారని కొనియాడారు. గౌడ కులస్తులకు ప్రతి మండలంలో ప్రత్యేకంగా కోటి రూపాయలతో సంఘ భవనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని గీత కార్మికులందరికీ పనిముట్ల కోసం రూ.10వేలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. గౌడ సంఘ భవన నిర్మాణానికి అదనంగా రూ.10లక్షలు కేటాయించాలని ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్‌ని ఎమ్మెల్యే కోరగా తక్షణమే ఆమోదం తెలిపారు. అనంతరం గౌడ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ మాట్లాడుతూ బహుజనుల పక్షపాతి సీఎం కేసీఆర్ అని కొనియాడారు. గౌడ సంఘం అభ్యున్నతి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని, వచ్చే ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు.

### మామిడిపల్లి గ్రామంలో..

నాగారం : మండలంలోని మామిడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సర్వార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ గురువారం ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ గోల్కొండ కోటను పాలించిన యుద్ధ వీరుడు సర్వాయి పాపన్నగౌడ్ అని కొనియాడారు. అనంతరం సెఫ్టీ మోకులను పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో ఐఏఎస్, బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, బీసీ వెల్ఫేర్ సెక్రటరీ కోతి కిశోర్‌గౌడ్, జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగంధర్‌రావు, వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, రాష్ట్ర బీసీ వెల్ఫేర్ అధ్యక్షుడు బూర వెంకటేశంగౌడ్, ఎంపీపీ గుండగాని కవితారాములుగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పులుసు యాదగిరిగౌడ్, గౌడ సంఘం జిల్లా నాయకులు పులుసు వెంకన్నగౌడ్, వెంకటనారాయణగౌడ్, సాయిలు, సంఘం నాయకులు గుండగాని రాములు, దుర్గయ్య, శ్రీను, గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేశ్, గోపగాని శ్రీను, అంజయ్య, గుండగాని అంబయ్య, పొదిల రమేశ్, సర్పంచులు అబ్బగాని పద్మాసత్యనారాయణ, బిల్లా పుష్పమాల, తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్, నాగారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే సర్కారు ధ్యేయం

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- బొల్లెపల్లి గ్రామస్తులు బీఆర్ఎస్‌లో చేరిక



కాంగ్రెస్ కార్యకర్తలకు గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

కట్టంగూర్, అక్టోబర్ 5 : వచ్చే ఎన్నికల్లోనూ బీఆర్ఎస్‌దే విజయమని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని బొల్లేపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 50మంది నాయకులు, కార్యకర్తలు గురువారం ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి ప్రతిఒక్కరూ మద్దతు ఇవ్వాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో గాదగోని రామ లింగయ్య, బండ వెంకట్‌రెడ్డి, పోగుల రామకృష్ణ, కలిమెర శ్రీను, పుట్ట ప్రశాంత్, ఊట్కూరి శ్రీను, జానయ్య, చిత్తలూరి లింగయ్య, గాదగోని నాగరాజు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు, ఎంపీపీ జెల్లా ముత్తి లింగయ్య, జడ్పీటీసీ తరాల బలరాములు, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, మాజీ ఎంపీటీసీ ఊట్కూరి శంకర్, పెద్ది బాలనర్సయ్య, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నాతి ప్రవీణ్ పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు
- పలు గ్రామాలకు చెందిన 200మంది బీఆర్ఎస్‌లో చేరిక



కల్వలపాలెంలో మహిళకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మాడ్గులపల్లి, అక్టోబర్ 5 : పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మండలంలోని కుక్కడం, గండ్రవానిగూడెం, తోపుచర్ల, కల్వలపాలెం, పాములపాడు గ్రామాలకు చెందిన 200మంది కాంగ్రెస్ కార్యకర్తలు గురువారం ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి ఆయా పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని పేదల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పథకాలకు ఆకర్షితులై ఆయా పార్టీలకు చెందిన అనేక మంది బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. కార్యకర్తలకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పార్టీని మూడోసారి అధికారంలోకి తీసుకొచ్చేలా కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో తండు లింగం, బొంగర్ల చక్రపాణి, సాయికుమార్, జహంగీర్, చిట్యాల రవి, ముత్తయ్య, అనంత, సీతారాములు, ఉపేందర్, లవకుశ ఉన్నారు. కార్యక్రమంలోఎంపీపీ పోకల శ్రీవిద్యారాజు, జిల్లా కోఆప్షన్ సభ్యులు మోసిన్ అలీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, మండల కోఆప్షన్ సభ్యుడు మోసిన్ అలీ, రాష్ట్ర నాయకుడు నిమ్మల నవీన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రాములుగౌడ్, సర్పంచులు అలుగుబెల్లి గోవింద్‌రెడ్డి, చింతకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, వాంకుడోతు సుధాకర్, మారుతి వెంకట్‌రెడ్డి, మహ్మద్ అఫ్జల్, నాంపల్లి శ్రీశైలం, యాతం లక్ష్మి, ఎంపీటీసీ కత్తి కనకారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.



నేరేడుచర్ల : చిల్లేపల్లికి చెందిన వివిధ పార్టీల నాయకులకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

# ఎమ్మెల్యే సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

నేరేడుచర్ల, అక్టోబర్ 5 : మండలంలోని చిల్లేపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు సుమారు 100మంది ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో జనరంజక పాలన అందిస్తున్నారని కొనియాడారు. గ్రామస్థాయిలో బీఆర్ఎస్ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో టీడీపీకి చెందిన వార్డు మెంబర్లు లింగయ్య, మరియమ్మ, యూత్ అధ్యక్షుడు గోపి, బీజేపీ సోషల్ మీడియా మండల కన్వీనర్ సైదులుతో పాటు కాంగ్రెస్ పార్టీలకు చెందిన సుమారు 100 మంది చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు, ఎంపీపీ లకుమళ్ల జ్యోతీభిక్షం, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, బీఆర్ఎస్ పట్టణ ఇన్‌చార్జి కొణతం సత్యనారాయణరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మత్స్యశాఖ చైర్మన్ పేరబోయిన వీరయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వల్లంశెట్ల రమేశ్‌బాబు, గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, చిల్లేపల్లి పీఏసీఎస్ చైర్మన్ శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి లింగయ్య, నాయకులు పాల్గొన్నారు.

### బొత్తలపాలెం కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌కు

పాలకవీడు, అక్టోబర్ 5 : బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి, బొత్తలపాలెం గ్రామ సర్పంచ్ బోగాల వీరారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడి సమక్షంలో గురువారం గులాబీ పార్టీలో చేరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో పెద్ద ఎత్తున చేరుతున్నట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అత్తి సత్యానారాయణ, రాంమ్మూర్తి, శ్రీనివాస్ ఉన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఎరెడ్ల సత్యనారాయణరెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# గుట్టలో వైభవంగా తిరు కల్యాణోత్సవం

యాదగిరిగుట్ట, అక్టోబర్ 5 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామికి అర్చకులు గజవాహన సేవను గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రధానాలయ వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన నారసింహ హోమం అనంతరం స్వామి, అమ్మవార్లను దివ్య మనోహరంగా ముస్తాబు చేసి సేవ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం స్వామి, అమ్మవార్ల తిరు కల్యాణోత్సవం ఘనంగా జరిపించారు. సుమారు గంటన్నర పాటు నిర్వహించిన కల్యాణోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తరించారు. అంతకుముందు స్వామి, అమ్మవార్ల నిత్యపూజలు ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామిని మేల్కొల్పి తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. అనంతరం స్వామి వారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయ స్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం స్వామి వారి వెండి మొక్కు జోడు, దర్బార్, తిరువారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.